# కీర్తన 5

. ప్రధా నగాయకునికి. పిల్లనగ్రోవితో పాడదగినది. దావీదు కీర్తన.

యెహోవా, నా మాటలు చెవినిబెట్టుము నా ధ్యానము మీద లక్ష్యముంచుము.

2 నా రాజా నా దేవా, నా ఆర్తధ్వని ఆలకించుము. నిన్నే ప్రార్థించుచున్నాను.

3 యెహోవా, ఉదయమున నా కంఠస్వరము నీకు వినబడును. ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని
సిద్ధముచేసి కాచియుందును.

4 నీవు దుష్టత్వమును చూచి ఆనందించు దేవుడవు కావు. చెడుతనమునకు నీ యొద్ద చోటులేదు

5 డాంబికులు నీ సన్నిధిని నిలువలేరు. పాపము చేయువారందరు నీకసహ్యులు

6 అబద్ధమాడువారిని నీవు నశింపజేయుదువు. కపటము చూపి నరహత్య జరిగించువారు యెహోవాకు
అసహ్యులు

7 నేనైతే నీ కృపాతిశయమునుబట్టి నీ మందిరములో ప్రవేశించెదను. నీ యెడల భయభక్తులు కలిగి నీ
పరిశుద్ధాలయము దిక్కు చూచి నమస్కరించెదను

8 యెహోవా, నా కొఱకు పొంచియున్న వారినిబట్టి నీ నిత్యానుసారముగా నన్ను విడిపింపుము. నీ
మార్గమును నా స్పష్టముగా కనుపరచుము.

9 వారి నోట యథార్థత లేదు. వారి అంతరంగము నాశనకరమైన గుంట. వారి కంఠము తెరచిన సమాధి.
వారు నాలుకతో ఇచ్చకములాడుదురు.

10 దేవా, వారు నీమీద తిరుగబడియున్నారు వారిని అపరాధులనుగా తీర్చుము. వారు తమ ఆలోచనలో
చిక్కుబడి కూలుదురుగాక. వారుచేసిన అనేక దోషములనుబట్టి వారిని వెలివేయుము.

11 నిన్ను ఆశ్రయించువారందరు సంతోషించుదురు. నీవే వారిని కాపాడుదువు గనుక వారు నిత్యము
ఆనందధ్వని చేయుదురు

12 యెహోవా, నీతిమంతులను ఆశీర్వదించువాడవు నీవే. కేడెముతో కప్పినట్లు నీవు వారిని దయతో
కప్పెదవు. కావున నీ నామమును ప్రేమించువారు నిన్ను గూర్చి ఉల్లసింతురు.

# Psalms 5

To the chief Musician upon Nehiloth, A Psalm of David.

1 Give ear to my words, O LORD, consider my meditation.

2 Hearken unto the voice of my cry, my King, and my God: for unto thee will I pray.

3 My voice shalt thou hear in the morning, O LORD; in the morning will I direct my prayer unto thee, and will look up.

4 For thou art not a God that hath pleasure in wickedness: neither shall evil dwell with thee.

5 The foolish shall not stand in thy sight: thou hatest all workers of iniquity.

6 Thou shalt destroy them that speak leasing: the LORD will abhor the bloody and deceitful man.

7 But as for me, I will come into thy house in the multitude of thy mercy: and in thy fear will I worship toward thy holy temple.

8 Lead me, O LORD, in thy righteousness because of mine enemies; make thy way straight before my face.

9 For there is no faithfulness in their mouth; their inward part is very wickedness; their throat is an open sepulchre; they flatter with their tongue.

10 Destroy thou them, O God; let them fall by their own counsels; cast them out in the multitude of their transgressions; for they have rebelled against thee.

11 But let all those that put their trust in thee rejoice: let them ever shout for joy, because thou defendest them: let them also that love thy name be joyful in thee.

12 For thou, LORD, wilt bless the righteous; with favour wilt thou compass him as with a shield.